మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

జేల్ ఫలితాలలో పియు విద్యార్థినికి ఫస్ట్ ర్యాంక్..

అభినందించిన ఇంఛార్జి రిజిస్ట్రార్, అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 11 ప్రభాతవార్త : పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగానికి చెందిన ఆఫ్రా నాజినిన్ టీజీపీఎస్సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో కెమిస్ట్రీ సబ్జెక్టులో ఉర్దూ మీడియంలో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును, మల్టీజోన్ 2 మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నది. ఈమె 2020,22 విద్యా సంవత్సరంలో పాలమూరు యూనివర్సిటీలో పీజీ కెమిస్ట్రీ సబ్జెక్టులో 94% సాధించి, యూనివర్సిటీ టాపర్‌గా నిలిచింది. ఈమె మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన వారి తండ్రి ఎండి జహురుద్దిన్ ప్రోత్సాహంతో చిన్నతనంలో నుంచే చదువులో రాణిస్తూ, కెమిస్ట్రీ అధ్యాపకుల సలహా సూచనలతో టిజిఎస్‌పిఎస్‌సి ఫలితాలలో సత్తా చాటింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇంఛార్జి రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. నూర్జహాన్, జ్ఞానేశ్వర్, ప్రదీప తదితరులు ఆఫ్రా నజ్మీన్‌ను అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఎలాంటి కోచింగ్ లేకుండా అధ్యాపకులు చెప్పిన ఈ పాఠాలను శ్రద్ధగా నోట్ చేసుకుని చదివానని తెలిపారు. అనంతరం ఆమె తండ్రిని జహురుద్దిన్‌ను ఆడపిల్లల చదువును ప్రోత్సహించినందుకు అభినందిస్తూ సన్మానించారు.

ఆఫ్రా నాజ్మిన్‌ను అభినందిస్తున్న పియు బృందం

తాత్కాలిక కోర్టు భవనంగా

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ?

ఆఫీస్‌ను ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నా..

త్వరలోనే కోర్టు, డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం

మక్తల్ ప్రాంత అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నా: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్,జులై 11 ప్రభాతవార్త : నియోజకవర్గానికి కోర్టును అధికారికంగా తీసుకువచ్చినందుకు నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో లాయర్ల బృందం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో సత్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలిపారు. మక్తల్ లో తన నివాసంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. మనకు ఇప్పటికి వచ్చిన డిగ్రీ కళాశాల, కోర్టుకు సొంత భవనం లేదు. రాబోయే రోజుల్లో ఈ భవనాలను కూడా నిర్మిస్తామని అన్నారు. భవనాలు నిర్మించేంత వరకు కోర్టు కార్యక్రమాలు కొనసాగించాలని దృఢ నిశ్చయంతో ఉన్నానని తెలియజేశారు. అవసరమైతే తన క్యాంపు ఆఫీస్‌ను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని విలేఖరుల సమక్షంలో అన్నారు. సంత బజారుకు కూడా ఆరు ఎకరాలు స్థలం సిద్ధంగా చేశామని తెలుపుతూ, ఎల్లవేళలా మక్తల్ ఆస్థిత్వాన్ని కాపాడుతానని, అభివృద్ధి కొరకు ముందుంటానని తెలిపారు. సంగంబండ కాలువ కొరకు 11 కోట్ల రూపాయలు మంజూరు చేసి 38 వేల ఎకరాలకు నీరు పారడానికి అవకాశం వచ్చిందని తెలియజేస్తూ అడిగిన వెంటనే మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంగంబండ పగలగొట్టిన కాలువ ద్వారా ట్రయల్ రన్ పూర్తి చేసుకుని వడ్వాట్ చెరువును నీటితో నింపామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి డాక్టర్ల కొరత ఉన్నందున ఆయన – మిగతా4లో..

కక్షపూరిత రాజకీయం

మానుకోవాలి

- అహంకారమే కెసిఆర్‌ను గద్దె దింపింది
- ఓట్లు వేయకుంటే పనులు చేయరా
- విర్రవీగితే కాంగ్రెస్‌కు అదేగతి
- వచ్చే ఎన్నికల్లో బిజెపిదే అధికారం
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- జడ్చర్ల కృతజ్ఞత సభలో ఎంపి డికె అరుణమ్మ
- భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు

మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపి డికె అరుణ

జడ్చర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 11 ప్రభాత వార్త: అకారణంగా తమ కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ హెచ్చరించారు. గురువారం ఎంపిగా ప్రమాణ స్వీకారం అనంతరం జడ్చర్లలో అధికారికంగా పర్యటించిన అరుణమ్మకు స్థానిక బిజెపి శ్రేణులు, అరుణమ్మ అభిమానులు సాదర స్వాగతం పలికారు. జడ్చర్లలోని ప్రేమ్‌రగా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కృతజ్ఞ సభలో ఆమె మాట్లాడారు. తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. జడ్చర్లలో కాంగ్రెసోల్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, తమకు ఓటు వేయలేదన్న కోపంతో కిందిస్థాయి కార్యకర్తలను వేధిస్తున్నారని, కార్యకర్తలను వేధిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి కుట్రులు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ తీరు మారకుంటే మీకూ కెసిఆర్‌కు పట్టిన గతే పడుతుందని జోస్యం చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఎవరితో పొత్తు లేకుండా సొంతంగా గెలవడం ఇదే మొదటిసారి అని చెప్పారు. కేంద్ర పథకాలు గ్రామస్థాయికి తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ అభివృద్ధి చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం జడ్చర్ల రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చేసేలా చూస్తానని, అమృత్ భారత రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి పథకం కింద ఎయిర్పోర్ట్‌లను తలదన్నేలా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. జడ్చర్లను సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి వినతి అందజేస్తానని, జడ్చర్ల సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ అయితే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తెచ్చుకోవచ్చని – మిగతా4లో..

కృతజ్ఞత సభకు హాజరైన క్యాకర్తలు

పోలీస్ చర్యలకు నిరసనగా విధులు

బహిష్కరించిన న్యాయవాదులు..

- భద్రాచలం సంఘటన మరువక ముందే సిద్ధిపేట సంఘటన...

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కల్వకుర్తిటౌన్, జులై 11 ప్రభాతవార్త: భద్రాచలం సంఘటన మరువక ముందే సిద్ధిపేట సంఘ టన చోటు చేసుకోవడం హే యమైన చర్య అని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షు లు కె.వెంకటరమణ అన్నా రు. సిద్ధిపేటలో అడ్వకేట్ ఎన్.రవికుమార్ పట్ల పట్టణ టూ టౌన్ ఎఎస్ఐ ఉమా రెడ్డి దాడి చేసి కొట్టడం పట్ల నిర సన వ్యక్తం చేస్తూ బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధు లను బహిష్కరించారు. భద్రా చలంలో న్యాయ వాదిని బేడీలు వేసి అరెస్ట్ చేసిన సంఘటన మరువక ముందే సిద్ధిపేట సంఘ టన చోటు చేసుకోడం పట్ల న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్వ కుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు బరితెగించి న్యాయవాదుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ ఉదాసీన త, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన క్రింది స్థాయి పోలీసులు హంతకులు, దొంగలపై చూపాల్సిన ప్రతాపాన్ని న్యాయవాదులపై చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో న్యాయవాదులు లక్ష్మణ్‌రాజ్, లక్ష్మణశర్మ, జే.లక్ష్మినారాయణ, జి.వెంకట్‌గౌడ్, కృష్ణయ్య, అమరేందర్, వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్..!

వినూత్న ఆవిష్కరణలకు దరఖాస్తుల ఆహ్వానం

పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 11 ప్రభాతవార్త : ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని, గృహిణి నుంచి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు. వినూత్న ఆవిష్కరణలు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 3 ఆగస్టు 2024 అన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని,గృహిణి నుంచి పాఠశాలలు, కళాశాలలు, స్థాయి విద్యార్థులు,విద్యావేత్తలు,వ్యవసాయదారులు ఇలా ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

దరఖాస్తు చేసుకునే విధానం...

పేరు,వయస్సు,ఫొటో,వృత్తి,చిరునామా, మండలం, జిల్లా ఆవిష్కరణ పేరు ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలలో రాసి పంపండి. ఆవిష్కరణ యొక్క 4 ఫొటోలు, ఆవిష్కరణ విడియో 2 నిమిషాలు, పైన చెప్పిన వివరాలు అన్నియు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 910 0678543కు ఆగస్టు 3వ తేదీ 2024లోపు పంపించాలని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి బిజ్జ శ్రీనివాసులు, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా సమన్వయకర్త లాస్య పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

30 ఎకరాలకు

మిగిలింది 8 ఎకరాలే..!

గాంధీ ట్రస్టు భూముల అన్యాక్రాంతంపై కదలిక

దేవాలయ భూములపైనా లోకాయుక్త విచారణ

స్థానిక మున్సిపల్ అధికారుల తీరుపై అసంతృప్తి

వాస్తవాలను మెజిస్ట్రేట్‌కు నివేదిస్తాంః లోకాయుక్త

విచారణ చేపడుతున్న లోకాయక్త బృందం

జడ్చర్ల,జులై 11 ప్రభాతవార్త : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గాంధీ ట్రస్టు వెంకటేశ్వరస్వామి ఆలయ భూముల అన్యాక్రాంతమయ్యాయని వచ్చిన ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు గురువారం లోకాయుక్త బృందం జడ్చర్ల పట్టణంలో విచారణ నిమిత్తం పర్యటించింది. ట్రస్టు భూములను దేవాలయ భూములను పరిశీలించి వాటికి సంబంధించిన సర్వే నంబర్లను మ్యాప్‌ను పరిశీలించారు. దీంతో ఆయా భూములను ఆక్రమించిన అక్రమార్కుల గుండెల్లో అలజడి మొదలైంది. పట్టణంలోని 30 ఎకరాల గాంధీ ట్రస్టు భూమి అన్యాక్రాంతమైందని దేవాలయ భూములు అన్యాక్రాంతమయ్యాయని ఫిర్యాదు చేసిన రెవెన్యూ మున్సిపల్ గ్రామ పంచాయతీ పురపాక అధికారులు పట్టించుకోవడం లేదని జడ్చర్ల పట్టణానికి చెందిన సామాజిక అనిల్‌కుమార్ లోకాయుక్తలో ఫిర్యాదు చేయడంతో లోకయుక్త మేజిస్ట్రేట్ విచారణ నిమిత్తం ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేసింది. దీంతో విచారణ అధికారులుగా లోకాయుక్త డిప్యూటి డైరెక్టర్ ముత్యంరావు, డీఎస్పీ విద్యాసాగర్ – మిగతా4లో..

మత సామరస్యానికి..త్యాగానికి ప్రతీకలు పీర్లు..

- **దట్టమైన ఊదు పొగలు,**
  డప్పుల మోతలు,చెర్నాకొలల ఝుళిపించలు..
- **అలయ్..బలయ్ ఆటలు..**
  ధూలో అంటు సవారీలు.. మొహర్రం ప్రత్యేకతలు..
- **మొహర్రం వేడుక కాదు..**
  ముస్లిం వీరుల త్యాగాలకు ప్రతీకలు..పీరీలు(పీర్లు)..
- **ముస్లింల పది రోజుల విషాద(శోక) దినాలే మొహర్రం..**
- **తెలంగాణలో హిందూ-ముస్లింలు**
  కలిసి జరిపే ఏకైక ఉత్సవం పీర్లపండుగ..

ఆసుర్‌ఖానాలో ఏర్పాటు చేసిన పీర్లు

భూత్పూర్,జులై 11,ప్రభాతవార్త : మొహర్రం అంటే తెలంగాణలో చాలా మందికి తెలియదు.పీర్ల పండుగంటేనే ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. కులాలు,మతాలకతీతంగా తెలంగాణలో హిందూవులు,ముస్లింలు,అన్ని మతాల వారు కలిసి జరిపే ఏకైక పండుగ పీర్లపండుగ. 14వ శతాబ్దంలో జరిగిన ప్రాణత్యాగానికి ప్రతీకగా పీర్ల పండుగను నిర్వహిస్తారు. శత్రువులతో కర్బలా మైదానంలో వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన హసన్-హుస్సేన్ అనే ఇద్దరన్నదమ్ములతో 72మంది ప్రాణత్యాగం చేసినందుకు గుర్తుగా వారిని గుర్తుచేసుకునే పంజాలే పీరీలని ముస్లిం మత పెద్దలు చెబుతారు.ముస్లింలు పీర్ల పండుగ మొహర్రంను తొమ్మిది రోజులు జరుపుతారు.మొహర్రం రోజుల్లో వీరు సంతాప దినాలు (విషాద దినాలు)గా పాటిస్తారు. ఈ తొమ్మిది రోజులు ఊదు పొగలను పీరీలకు సమర్పిస్తారు.ముస్లింలలో కొన్ని తెగల (సున్నీ) వారు పీరీల ఊరేగింపులో నల్లదుస్తులు ధరించి గుండెలు బాదుకుంటూ మాథం నిర్వహిస్తారు.తొమ్మిది రోజుల పాటు విషాద దినాలుగాను, సంతాపాల్ని ప్రకటిస్తుంటారు.ముస్లింలు లేని ఊర్లు,గ్రామాలలో ఇతర మతాల వారే పీరీలనేర్పాటు చేసి పీర్ల పండుగ ఉత్సవాలు నిర్వహిస్తారు. మొహర్రం మాసం ఆరంభం రోజు నుంచి ఇస్లాం నూతన సంవత్సం ప్రారంభ మౌతుంది.ఇది ఆరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెలగా భావిస్తారు. ముస్లింలు మొహర్రం మాసంలో తొలి పదిరోజుల్ని విషాద దినాలు భావిస్తారు.నల్లదుస్తులు ధరించి సంతాపం పాటిస్తారు.ఈ పది రోజుల హసన్-హుస్సేన్‌ల వీరోచిత పోరాటాలకు సంబంధించిన జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకుని సంతాప దినాలు నిర్వహిస్తారు.పీరీలంటే ముస్లిం త్యాగ మూర్తుల జ్ఞాపకంగా భావించే జెండాలు.వీటినే దట్టీలంటారు. ముస్లింలు ఈ దట్టీలనే పవిత్రంగా భావించి దేవుళ్లుగా కొలుస్తారు.పం జా,హస్తం,నెలవంక వంటి ఆకారాల్లో ఈ జెండాలుంటాయి.మొహర్రం నెలలో చంద్రుడు స్పష్టంగా కనిపించే ఐదో రోజు రాత్రి పంజూక,పీఠా రా,తాబూద్ అనే పంజాల నుంచిన పెట్టెను ముజావర్(మొల్ల)ఇంటి నంచి భారీ ఊరేగింపుతో ఆసుర్‌ఖానా (పీర్లమసీదు)లకు తెస్తారు.ఈ పంజాలకు,విగ్రహాలకు పదిరోజుల పాటు ఫాతేహాలు జరిపిస్తారు. పీరీలనేర్పాటు చేసే స్థలాలను ఆసుర్‌ఖానాలు అంటారు. పీరీలంటే వీరుల యొక్క హస్తాకృతులు,పంజాల రూపంలో కొలుస్తారు.హసన్, హుస్సేన్,ఇమాంఖాసిం,అల్లా భక్ష్ అనే పేర్లతో పీర్లను పిలుస్తూ కొలుస్తా రు.దేశవ్యాప్తంగా జరిగే అతిపెద్ద మత ఉత్సవాల్లో మొహర్రం ఒకటి.ఈ ఉత్సవంలో అన్ని మతాల వారు పాలు పంచుకుని మతసామరస్యానికి మన దేశం ఎంత ప్రాధాన్యమిస్తుందో తెల్పుతారు. సవార్లు భద్ర పరిచే పెట్టెలను కదల్చే రోజు నుంచి పీరీలను నిమజ్జనం వరకు మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగాను,బాధాతప్త హృదయా లతో ఆసుర్ ఖానాల ముందు ఏర్పాటు చేసిన పెద్ద గొయ్యి అలావ్ చుట్టూ అలయ్ బలాయ్ ఆడుతుంటారు.కొంత మంది ముస్లిం శోకతప్త హృదయాలతో పాటలు, గేయాలను పాడుతుంటారు.కొంత మంది ఈ పది రోజులు ఉపవాస దీక్షలు చేస్తారు. ముస్లింలు పానకం తయారు చేసి బంధు మిత్రులకు పంచుతారు.తెలంగాణ వ్యాప్తంగా కులాలు,మతా లకతీతంగా పీర్లపండుగను పది రోజుల పాటు పెద్ద ఉత్సవంగా భావిస్తూ ఊరూరా పీర్ల పండుగను ఎంతో సంబురంగా నిర్వహిస్తారు.

జోగులాంబ అమ్మవారి

సన్నిధిలో ట్రైని కలెక్టర్‌లు..

గద్వాల ప్రతినిధి,జులై 11 ప్రభాతవార్త : తెలంగాణ దర్శన్‌లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాకు సందర్శించిన ట్రైని కలెక్టర్లు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన 2023 బ్యాచ్‌కు చెందిన ఐఏయస్ ట్రైనీ కలెక్టర్లు ఉమా హారతి వికారాబాద్ జిల్లా, అజ్మీర్ సంకేత్ కుమార్ నిజామాబాద్,గరిమ నరుల నారాయణపేట ,అభిగ్యాన్ మాల్వియా ఆదిలాబాద్ అజయ్‌యాదవ్ కరీంనగర్, మృనాల్ శ్రేష్ట ఖమ్మం ,మనోజ్ సంగారెడ్డి గురువారం – మిగతా4లో..

పట్టుచీరలు పరిశీలన చేస్తున్న ట్రైని కలెక్టర్ లు

భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డులో వనమహోత్సవం..!!

- మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్..

భూత్పూర్,జూలై 11,ప్రభాతవార్త : వనమహోత్సవంలో భాగంగా గురువారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పదోవార్డులో వనమహోత్సవం నిర్వహించారు. వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెట్లు మానవ జీవితంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయన్నారు. సకల జీవకోటి రాసులకు గాలి ఎంతో అవసరమై ఉంటుందని, స్వచ్ఛమైన గాలి చెట్లద్వారానే వస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,మేనేజర్ అశోక్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్‌కుమార్,సత్తూర్ రాకేష్‌గౌడ్,షేక్ మొహ్మద్‌యాసిన్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్,మాల విఠల్‌దాస్ వెంకటేష్‌తో పాటు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్,కాంగ్రెస్ మైనార్టీ సెల్‌అధ్యక్షుడు జమీర్ పాల్గొన్నారు.

అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని ఎంపి అరుణమ్మకు వినతి

దేవరకద్ర,జులై 11 ప్రభాతవార్త: దేవరకద్రలో మూసివేసిన స్థానిక రైల్వేగేటు వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మకు పట్టణ వ్యాపారస్థులు,ప్రజలు గురువారం వినతిపత్రం అందజేశారు. గత కొన్నిరోజులు క్రితం స్థానిక రైల్వేగేటును మూసివేయడంతో రాకపోకలు నిలిచిపోయి వ్యాపారస్థులు,పట్టణప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దీంతో ఎంపిగా గెలిచిన తరువాత దేవరకద్రకు తొలిసారిగా వచ్చిన ఎంపీ అరుణమ్మకు రైల్వేగేటు కింద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఈ విషయంలో తమ వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ వ్యాపారస్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఇంజనీర్స్‌డే వేడుకలు

దేవరకద్ర,జులై 11 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం స్విట్స్ ఇంజనీర్ కళాశాలలో గురువారం తెలంగాణ ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కళాశాలలో తెలంగాణ ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలీనవాజ్ జంగ్ బహదూర్ 147వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జయంతి ఎడ్యూకేషన్ సొసైటి కార్యదర్శి బి.శ్రీనివాస్‌రెడ్డి,ప్రిన్స్‌పాల్ డాక్టర్ పి.సుధాకర్,డీన్ కే.సుధాకర్‌లతో పాటు ఆయా విభాగాల అధిపతులు,విధ్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే

మండల నోడల్ అధికారి అనిల్‌గౌడ్

మక్తల్ టౌన్,జులై 11 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్తల్‌లో బదిలీపై వెళ్లిన నారాయణ, మొహినుద్దిన్‌ను ప్రమోషన్‌పై వెళ్లిన కుసుమ, రమేష్‌లను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీల్కోలు పలికారు. జిహెచ్ఎం అనిల్‌గౌడ్ మాట్లాడుతూ ప్రమోషన్‌పై వెళ్లిన బదిలీపై వెళ్లిన ఏ పాఠశాలకు వెళ్ళినా విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యమని వారి విద్యాబుద్ధులు, నేర్పరితనము, జీవన నైపుణ్యాలను మనం పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులకు ఉన్నదని వృత్తిలో సంతోషం ఇచ్చేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని విద్యార్థులకు పాటుపడే ఉపాధ్యాయులను విద్యార్థులు ఏనాడు మరువలేరని, అందుకే ఇప్పుడు ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థి తన బిడ్డనే అనుకుని ఆత్మీయతతో పలకరించి ఆసక్తితో విద్యాబోధన చేసినట్లయితే వారి మనసుల్లో చిరస్థాయిగా మిగిలిపోతామని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి ఉన్న లక్ష్యాలను కలిగి ఉన్నత స్థానాలకు ఎదగాలని లక్ష్యసాధన మనసులో ఉంచుకొని తీన జీవన ప్రయాణం కొనసాగించినట్లయితే తప్పని సరి పరిస్థితుల్లో జీవితంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు నాగార్జున, రాజగోపాల్, శంకరయ్య, ప్రహ్లాద్, నరసింహులు, వెంకటయ్య,లక్ష్మి, హేమకుమారి, అనురాధ, కృష్ణవేణి, లక్ష్మయ్య, శ్రీనివాసులు, మీనాకుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు. రిటైర్డ్ అయినటువంటి అరుణ పాల్గొన్నారు.

ఎల్లమ్మకుంట ప్రాంతంలో ఇళ్ల మధ్యలో ఆగిన మురుగునీరు

కొద్దిపాటి వర్షానికే గుంతలమయంగా మారిన ఎల్లమ్మకుంట దారి

మక్తల్ టౌన్,జులై 11 ప్రభాతవార్త : స్థానిక మక్తల్ పట్టణలోని ఎల్లమ్మకుంట ప్రాంతంలో రోడ్లు, మురుగునీటి వ్యవస్థ అద్వాన స్థితికి చేరుకున్నాయి. మక్తల్ బస్టాండ్‌కు అతి సమీపంలో ఉన్నగాని కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని కొద్దిపాటి వర్షానికి రోడ్లు సముద్రాన్ని తలపిస్తున్నాయన్నారు. రోడ్డుపై నీళ్లు ఆగడంతో ఇళ్ల మద్యలో పాదచారులకు నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. మురుగునీరు ఇండ్ల మధ్య ఆగడంతో దోమలు, ఇతర కీటకాలు వచ్చి చేరడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. కొత్తగార్లపల్లి రోడ్డుకు వెళ్లే మార్గంలో ప్రభుత్వ హాస్టల్, కొత్తగా ప్రైవేట్ కళాశాలలు ఉన్నందున ప్రతిరోజు విద్యార్థులు వందల కొద్ది రాకపోకలు కొనసాగిస్తున్నారని, అవస్థలు పడుతున్నారని తెలిపారు.

ఇండ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు

దేవరకద్రలో ఘనంగా ఎంపి అరుణమ్మ కృతజ్ఞత సభ

- కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపికి ఘనసన్మానం - ఆంజనేయస్వామి దేవాలయంలో ఎంపి పూజలు

కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న ఎంపి డి.కె.అరుణ

బైక్‌ర్యాలి నిర్వహిస్తున్న పార్టీ నాయకులు,కార్యకర్తలు

దేవరకద్ర,జులై11 ప్రభాతవార్త: దేవరకద్రలో గురువారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మ కృతజ్ఞత సభను ఘనంగా నిర్వహించారు. ఎంపిగా గెలిచిన తరువాత అరుణమ్మ తొలిసారిగా దేవరకద్రకు రావడంతో బీజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి,మండల అధ్యక్షుడు కృష్ణంరాజుల అధ్వర్యంలో ఆమెకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఆమె ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీనివాసగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కృతజ్ఞతసభలో ఎంపి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి బిజేపి అహర్నిశలుపాటుపడుతుందన్నారు. నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎంపీకి గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కర్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు రాజేందర్‌రెడ్డి,పద్మజారెడ్డి,పద్మభూషణ్, రాజవర్ధన్‌రెడ్డి,బిజీపి పార్టీ బిసి రాష్ట్ర ఎక్జ్‌క్యూటివ్ సభ్యుడు దేవన్నసాగర్,పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర నాయకుడు ఎగ్గని నరసింహ్ములు,బీజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి,జిల్లానాయకులు యజ్ఞభూపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,మణిదీప్,అంజి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌కు వంద పడకల ఆసుపత్రి కేటాయించండి

మఖ్దుల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

ఆత్మకూర్ జులై 11 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి 100 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మఖ్దుల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆత్మకూర్ బిజెపి నగరశాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు వినతిపత్రం సమర్పించారు. ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి 100 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మఖ్దుల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆత్మకూర్ బిజెపి నగరశాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు వినతిపత్రం సమర్పించారు. ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి పథకం లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం బిజెపి నాయకులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిసి ఆత్మకూరు అభివృద్ధి పై వినతిపత్రం అందజేశారు. ఆత్మకూర్ పట్టణానికి వంద పడకల ఆసుపత్రి తో పాటుగా ప్రత్యేక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించాలని ఆత్మకూర్ పరమేశ్వర స్వామి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్లుగా తీర్చిదిద్ది ఆత్మకూరు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఆత్మకూరు నుండి గద్వాల పట్టణానికి చేరుకునేందుకు జూరాల గ్రామం వద్ద కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేసి ప్రజల రవాణా సౌకర్యం చర్యలు తీసుకోవాలని తద్వారా ఆత్మకూరు నుండి గద్వాలకు 25 కిలోమీటర్ల దూరం తగ్గి అవకాశం ఏర్పడుతుందని వారు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులకు ప్రత్యేక నిధులు కేటాయించి అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణాల కోసం నిధులు వెచ్చించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బదులిస్తూ ఆత్మకూర్ అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని అభివృద్ధి చేసుకునేందుకు అందరూ రాజకీయాలకతీతంగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆశ్విని కుమార్ బిజెపి నాయకులు బాలు, రాజు, బాలకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్ మహేశ్వరి తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి సన్మానాలు..!!

- సన్మానించిన మున్సిపల్ చైర్మన్,మాజీ ఎంపిపి,కాంగ్రెస్ నాయకులు..

భూత్పూర్ నూతన పోలీస్ ఎస్సై చంద్రశేఖర్‌ను శాలువతో సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

నూతన ఎస్సై చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు

భూత్పూర్,జులై 11,ప్రభాతవార్త : భూత్పూర్ నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను బుధ,గురువారాలలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులుతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి,బోరింగ్ నర్సింహులు ఘనంగా సన్మానించారు. గురువారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,సత్తూర్ సురేష్‌గౌడ్ తదితరులున్నారు. భూత్పూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా ఎస్సై చంద్రశేఖర్‌ను అభినందించి శాలువ,పూలమాలతో సత్కరించారు. మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు ఎస్సైని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విధంగా బీజేపీ నుంచి పట్నం శ్రీశైలం నూతన ఎస్సై చంద్రశేఖర్‌ను ప్రత్యేకంగా కలుసుకుని శాలువతో సన్మానించారు.

ఎస్సై చంద్రశేఖర్‌ను శాలువతో సత్కరిస్తున్న పట్నం శ్రీశైలం

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేసిన అల్లపూర్ ఎమ్మెల్యే విజయుడు

చెక్కులను పంపిణి చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల జులై 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని 6 గ్రామాలలో గురువారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక మండల నాయకులతో కలిసి చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. పెద్దదిన్నెగ్రామానికి చెందిన కురువ తిమ్మప్ప కు 2 లక్షల రూపాయలు వల్లూరు గ్రామానికి చెందిన రామ గోవిందుకు 27 , వేలు కోదండపురం గ్రామానికి చెందిన సుధాకర్‌కు 5 వేలు ధర్మవరం గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ నాయుడుకు 23 వేలు, బీచుపల్లి గ్రామానికి చెందిన భగవాన్ కు 16 వేలు 5 వందలు ఆర్ గార్లపాడు గ్రామానికి చెందిన తెలుగు కర్రే బీసన్నకు 38 వేల రూపాయలు మొత్తం 3 లక్షల 95 వేల రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా అలంపూరు ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట ముఖ్య నాయకులు జోగులాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్ దేవ్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, రఘురెడ్డి, గిడ్డారెడ్డి, కిశోర్, రవి ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుంకన్న, రాజశేఖర్ గౌడ్, పెద్దదిన్నె వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేశ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విదేశాలలో ఉన్నత విద్యఅభ్యసించే మైనారిటీ విద్యార్థులు ఆన్లైన్లలో దరఖాస్తు చేసుకొండి

గద్వాల ప్రతినిధి ,జులై 11,ప్రభాతవార్త : విదేశాలలో ఉన్న విద్యను అభ్యసించే క్రైస్తవ మైనారిటీ విద్యార్థులు స్కాలర్షిప్ ఆన్లైన్ దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు తేది:01 01-2024 నుండి 31-07-2024 వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థుల మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ సంక్షేమ శాఖ చైర్మన్ దీపక్ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు .అర్హులైన విద్యార్థులు ఏదైనా పీ.జీ కోర్స్‌కు సంబంధించి వెబ్సైట్ నందు ఆగస్టు 7వ తేదీలోపు దరఖాస్తు చేసు చేసుకోవాలని తెలిపారు .దరఖాస్తు సమయంలో కుల నివాస ధ్రువీకరణ పత్రాలు, ఎస్.ఎస్ సి ఇంటర్ ,డిగ్రీ మార్కుల జాబితా ఇతర పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని ,వారి యొక్క హార్డ్ కాపీలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ,కార్యాలయం నందు ఆగస్టు 27 లోపు అందించవలెనని తెలిపారు .అదనపు వివరాల కోసం 8099059007 నెంబరును సంప్రదించగలరు .

ఎమ్మెల్యేని సన్మానించిన కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు

ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్స్

గద్వాల ప్రతినిధి జులై 11 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కౌన్సిలర్స్ కృష్ణ, సుధాకర్, బంగి సుదర్శన్, గ్రామాల, పట్టణ నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అదే విధంగా మాజీ సర్పంచు వీరన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త గణేష్ ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి, రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.వేణుగోపాల్, నజీర్, సతీష్, ఆనంద్ గౌడ్, గోవిందు, నర్సింహులు, సీతారాములు, వెంకటేశ్వర్ శెట్టి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ..!!

భూత్పూర్,జులై 11,ప్రభాతవార్త : ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భూత్పూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారులు,సిబ్బంధి భూత్పూర్ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలను గూర్చి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు వివరించారు. ర్యాలీ విద్యార్థులతో పాటు పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్ఓ అయూబ్‌ఖాన్, హెచ్ఎస్ సుధాకర్,హెచ్ఎ శ్రీనివాస్‌తో పాటు ఎఎన్ఎంలు ఒబేడ్ లలిత,వెంకటనర్సమ్మ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని సన్మానించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు

గద్వాల ప్రతినిధి ,జులై 11, ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వివిధ గ్రామంలోని ,గద్వాల పట్టణ నాయకులు ,కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ,వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ మురళి,నాగిరెడ్డి ,నరహరి శ్రీనివాసులు మాజీ ఎంపీపీలు విజయ్ ,ప్రతాప్ గౌడ్ ,మాజీ చైర్మన్ జి.వేణుగోపాల్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,డిఆర్ విజయ్ ,కురుమన్న ,భగీరథ వంశీ రామాంజనేయులు,లక్ష్మన్న దౌలన్న, రంజాత్ ,వీర రెడ్డి తిమ్మప్ప కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా సన్మానం

ఉప్పునుంతల, జులై 11 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్ ఎంపిక కావడంతో గురువారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన జిల్లెల జగత్‌రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

నివాళులర్పించిన ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి...

ఇటిక్యాల జులై 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని జింకలపల్లి గ్రామానికి చెందిన ముష్టి లచ్చమ్మ అనే మహిళ వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు. గరువారం విషయం తెలుసుకున్న కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి గ్రామానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాన్ని ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష మైనారిటీ విద్యార్థులకు శిక్షణ తరగతులు...

గద్వాల ప్రతినిధి జులై 11 ప్రభాతవార్త : గూప్-1 మెయిన్స్ పోటీ పరీక్షల కోసం మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ తరగతులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి యం.ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనారిటీస్ (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్షీలు) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 19 లోగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మూడవ అంతస్తు, జామియా నిజమియ కాంప్లెక్స్, గన్ ఫౌండ్రి, హైదరాబుదులో ఇవ్వవలసిందిగా తెలిపారు. ఈనెల 22 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతున్నట్లు మరిన్ని వివిరాలకు 040-23236112 నెంబర్ కు పని రోజులలో ఉదయం 10:30 గంటలకు నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

నేడు కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన


ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో 11 గంటలకు స్టేడియంలో పుట్‌బాల్ కార్డుల ప్రారంభం, 11.30 గంటలకు కల్వకుర్తి బస్టాండ్‌లో నూతన బస్సుల ప్రారంభం, 12 గంటలకు ఇందిరా నగర్‌కాలనీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించనున్నట్లు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే పాల్గొనే పలు కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

10వ తరగతి విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి పాఠశాల నుంచి 10వ తరగతిలో టాపర్‌గా నిలిచిన 10 పాఠశాలల నుంచి 19మంది విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లక్ష్మి నరసింహరావు, శోభన్‌బాబు, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, ఇంటర్ కళాశాలప్రిన్సిపాల్ సురేందర్, అధ్యాపకులుసదానందంగౌడ్, ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా అనిల్‌నాయక్

అనిల్‌నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త: ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు మండల ఎన్ఎస్‌యూఐ నూతన అధ్యక్షులుగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన మూడావత్ అనిల్‌నాయక్‌ను నియమిస్తూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి జారీ చేసిన ఉత్తర్వులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ తాలూకా అధ్యక్షులు పరుశరాం చేతుల మీదుగా అనిల్‌నాయక్‌కు అందించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులుగా ఎన్నికైన అనిల్‌నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. అనిల్‌నాయక్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో మండల అధ్యక్ష పదవి కేటాయించినందుకు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యేచల్లా వంశీచంద్‌రెడ్డి, ఎంపీమల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిలతో పాటు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, నాయకులు శేఖర్, పుల్లయ్య, మల్లేష్‌గౌడ్, రమేష్‌నాయక్, బక్య నాయక్, కాడూరాం నాయక్, దశరథ్‌నాయక్, నర్సింహ్మ, అంజయ్య తదితరులు ఉన్నారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ట్రైనీ ఐపిఎస్‌లు

జోగులాంబ అమ్మవారి ఆలయ సన్నిధిలో ట్రైనీ ఐపిఎస్‌లు

ఇటిక్యాల్ జులై 11 ప్రభాతవార్త: తెలంగాణకు కేటాయించిన 2023 ట్రైనీ ఐఏఎస్‌లు గురువారం అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి ఆలయాన్ని 7 గురు ట్రైనీ ఐఏఎస్‌లు ఉమా, హారతి అజ్వీర సంకేత్ కుమార్ గరిమ నరుల ,అభిగ్యాన్ మాల్వియా అజయ్ యాదవ్ మృనాల్ శ్రేష్ట మనోజ్ ట్రైనీ ఐఏఎస్‌లు అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .వారికి ఆలయ ఈవో పురంధర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు వారికి స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో అలంపూర్ తాహ సిల్దార్ మంజుల.ఈవో పురంధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

జోగులాంబ ఆలయ హుండీ లెక్కించిన లెక్కింపుతో ఆలయ సిబ్బంది

ఇటిక్యాల్ జులై11 ప్రభాతవార్త: అల్లంపూర్ పట్టణంలో వెలిసిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ అమ్మవారి ఆలయ హుండీ ని లెక్కించారు 110 రోజులకు గాను 58 లక్షల 66 వేల 623 రూపాయల ఆదాయం ఆలయానికి వచ్చిందని ఈవో పురేందర్ కుమార్ తెలిపారు .ఇందులో అమ్మవారి హుండీ ద్వారా 49 లక్షల 12 వేల 941 రూపాయలు శ్రీస్వామి వారి హుండీ ద్వారా 9లక్షల 37వేల134 రూపాయల అన్నదాత సత్రం ద్వారా 16 లక్షల 548 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు అదేవిధంగా 3 అమెరికన్ డాలర్లు 5 ఆస్రేలియా డాలర్లు 5 దినామ్స్ దుబాయ్ 10 సింగపూర్ డాలర్లు 5 కెనాడా డాలర్లు వచ్చినట్లు అలాగే 33 గ్రాముల మిశ్రమ వెండి 110 రోజులకు సంబంధించిన అమ్మవారి ఆయలం నుండి ఆదాయం లభించినట్లు ఈఓ పురంధర్ కుమార్ తెలిపారు.

అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

● వాల్మీకి యూత్ అధ్యక్షుడు నందిన్నె నాగేష్

కెటిదొడ్డి, జులై 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని నందిన్నె గ్రామానికి చెందిన మండల వాల్మీకి యూత్ అధ్యక్షులు నందిన్నె నాగేష్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 ఏళ్ల వాసంతి వాల్మీకి అనే చిన్నారి పార్కులో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ వ్యక్తులు మాయమాటలు చెప్పి పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేసి కాలువలో పడేయటం జరిగిందని అన్నారు. జరిగిన సంఘటన చాలా బాధాకరం, అమానుషమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పోలీసువారు చర్యలు తీసుకుని నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని సోషల్ మీడియా ద్వారా డిమాండ్ చేశారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం!

● మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ జులై11 ప్రభాతవార్త: మఖ్తల్ నియోజకవర్గం రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేసుకుందామని మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరచింత, ఆత్మకూరు మండలాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు స్థానిక నాయకులు తనకు సంపూర్ణ సహకారాలు అందించాలని ఇలాంటి వేషధాలు లేకుండా రాజకీయ వివిక్ష చూపకుండా అభివృద్ధి సాధించేందుకు తాను శక్తివంచన లేకుండా తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా ఆత్మకూరు నుండి రేచింతల వరకు బీటీ రోడ్డు నిర్మాణం గానీ ఆత్మకూరులోని పరమేశ్వర స్వామి చెరువు కట్టను వెడల్పు చేసేకునేందుకు డబ్బులు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసుకునేందుకు ఇప్పటికే దాదాపు కోటి యాభై లక్షల రూపాయలతో భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేసినట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రియదర్శిని జూరాల ప్రాజుక్టు

ఆత్మకూరు మున్సిపల్ పాలకవర్గం తరపున ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే

నుండి ప్రధాన ఎడమ కాలువ ద్వారా స్థానిక రైతాంగానికి మంచినీరు, సాగునీరు అందించేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగగా మార్చేందుకు ఆగష్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ చేసేందుకు కట్టుబడి ఉందని అందుకు రైతులను అభివృద్ధి పథంలో కొనసాగించేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు అభివృద్ధి నిమిత్తం కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ అభివృద్ధి కోసం నిధులను విచించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటారని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు 76 చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమానికి ముందుగా ఉపాధ్యాయ సంఘం, మత్స్యకార్మిక సహకార సంఘంలో ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ అధ్యక్షత వహించగా తహశీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కల్లు గీతా పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్ తదితరులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కప్పెట వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

భూత్పూర్, జూలై 11, ప్రభాతవార్త: భూత్పూర్ మండలంలోని కప్పెటలో గురువారం నిర్వహించిన వనమహోత్సవంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ గ్రామానికి కేటాయించిన టార్గెట్‌ను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత మండల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఉన్న అమ్మ ఆదర్శపాఠశాలనుఆకస్మికంగాతనిఖీ చేశారు. డీఎల్‌పీఓ పండరీ నాథ్‌తో పాటు ఎంపీఓ, ఏపీఓ, టీఏ, పీఎస్‌లతో పాటుపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

కేసిఆర్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు గంగాభిషేకం

కొత్తకోట జులై 11 ప్రభాతవార్త : కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీలను కాశీ, అయోధ్య పుణ్యక్షేత్రాల యాత్రలో భాగంగా గురువారం కాశీ లోని పవిత్ర గంగ నీటితో మాజీ సీఎం కెసిఆర్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు స్నానం చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావాలని కాశీనాథున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ కీర్తిని ఖండాతరాలకు వ్యాపింపజేసిన ఘనత కేసిఆర్ దే అని అన్నీ అన్నారు. మేము తెలంగాణోళ్ళం అంటూ నేడు తలెత్తుకొని సగర్వంగా చెప్పుకుంటున్నామంటే..దానికి కారణం కెసిఆర్ యే అని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆలన్న పదేళ్ళ పాలనలో దేవరకద్ర నియోజకవర్గంలో కలిమితో పల్లెలు కళకళలాడాయి. వాగులు, వంకలు చెక్ డ్యాములై బీడు భూముల్లోకి జలసంపద పరుగులు పెట్టిందని తెలిపారు. చేలు, చెలుకలు పచ్చచీర కట్టుకున్నట్టు పండుముత్తైదువులా మెరిసిపోయాయి. భూగర్భ

కెసిఆర్, ఆల చిత్రపటాలకు గంగభిషేకం చేస్తున్న మాజీ ఎంపీపీ

జలాలు ఎగసిపడ్డాయి. గ్రామీణ సంపద పెరిగిందని గుర్తు చేశారు. ఈ ఇద్దరు నేతలు మళ్ళీ గెలువాలని కొత్తకోట మాజీ ఎంపిపి గుంతమౌనిక, మల్లేష్‌కాశీనాథునికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు వడ్డే శ్రీనివాసులు, లక్ష్మి గోవింద్, అల్లాబాషా పాల్గొన్నారు.

విలేకరులపై దాడి మీడియా స్వేచ్ఛను హరించడమే

ఆర్డీఓ శ్రీనుకు వినతి పత్రం అందజేస్తున్న మీడియా సోదరులు

కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త: మీడియా ప్రతినిధులపై దాడి చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య అన్నారు. గత మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా క్యాంపస్‌లో నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు పోటీ పరీక్షలను వాయిదా వేయాలని నిరసన తెలుపుతున్న క్రమంలో మీడియా కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పాలమూరు చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీగా వెళ్లి కల్వకుర్తి ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. అనంతరం కల్వకుర్తి సీఐ నాగార్జునకు మీడియా ప్రతినిధిపై దాడికి పాల్పడ్డసీఐని, ఇతరపోలీస్ సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దుబ్బ నాగేష్, మోహిన్‌బాబా, భాస్కర్, కస్తూరి శ్రీను, తన్వీర్, బాలరాజు, రమేష్‌తో పాటు పలువురు జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

ఏస్సైగా ప్రమోషన్ పొందిన రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ

అమరచింతలో పోస్టింగ్...

గద్వాల ప్రతినిధి జులై 11 ప్రభాతవార్త : గద్వాల రైల్వే స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రామకృష్ణ ఈ 3న ఏస్సై గా పదోన్నతి పొంది వనపర్తి జిల్లాకు బదిలీ పైన వెళ్లినట్లు ఆయన తెలిపారు. గద్వాల రైల్వే స్టేషన్ లో 11 సంవత్సరాలు రైల్వే హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వనపర్తి జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్‌లో ఏస్సైగా విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గద్వాల రైల్వే ఉద్యోగ ప్రయాణంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఉట్కూర్, జులై 11 ప్రభాతవార్త: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అన్ని విధాలుగా వెన్నంటి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గం పంట పొలాలు నీటి ఎద్దడి లేకుండా తీరుస్తామని అన్ని విధాలుగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ధనుంజయగౌడ్, తహసిల్దార్ మమత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడువిఘ్నేశ్వర్‌రెడ్డి, మాజీసర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, శివరామరాజు, భీమకవిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక చేయూత

విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దండోత్కర్ వెంకోజీ

కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆదిలక్ష్మి హెచ్ఈసీ గ్రూపులో స్టేట్ ర్యాంక్ సాధించింది. అమ్మాయి ప్రతిభను గుర్తించిన ఊర్కొండ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దండోత్కర్ వెంకోజీ బుధవారం ఆమె ఇంటికి వెళ్లి ఆదిలక్ష్మికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకోజీ మాట్లాడుతూ పేదరికాన్ని లెక్క చేయకుండా చక్కగా చదివి కల్వకుర్తిటౌన్‌కి, మన కళాశాలకు మంచి పేరు తెచ్చేలా ఆదిలక్ష్మి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థి ఆదిలక్ష్మికి ఆర్థిక సహాయం అందించిన దండోత్కర్ వెంకోజీని కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేణు, సదానందంగౌడ్, రమాకాంత్, మహబూబ్‌అలీ, మల్లేష్, రాజేష్, గిరిబాబు, పరుశరాం, శ్రీనివాస్, లక్ష్మయ్య, సంతోష్‌గౌడ్, బాలయ్య తదితరులు ఉన్నారు.

సద్దాలోనిపల్లిలో 11 రోజులు మొహరం వేడుకలు

మల్దకల్ జులై 11 ప్రభాతవార్త : మల్దకల్ మండల్ పరిధిలో సద్దాలోనిపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం మొహరం, హిందువులు, ముస్లింలు, జరుపుకుంటారు. వివరాలలోకి వెళితే ఈ పండుగ అమాస చూసి గుంత తవుతారు, గుంత తవ్విన ఐదు రోజులకు పీర్లు కూర్చుంటాయి. మసీదులో, చిన్న సరి రోజున రాత్రి ప్రతి కుటుంబంలో కొత్త బట్టలు వేసుకొని దేవుని దగ్గర దండ వేసుకొని ఫకీరు అవుతారు. ఈ ఫకీర్ అయిన రోజు రాత్రి నుంచి ఇంటి ఇంటికి వెళ్లి సవ్వ సోన్ బవ్వా సోన్ ధూలే అంటూ అన్నం అడుక్కొని వస్తారు. ఇది ఆరు రోజులు ఉంటుంది. 11వ రోజు ఇంటి ఇంటికి పొటేలి బలి చేస్తారు. అదేరోజు గుంత బూనుతుంది పీర్లు ఏటికి వెలుతాయి అని గ్రామ ప్రజలు తెలిపారు.

హకీంపేటకు తరలిన విద్యార్థులు

హకీంపేట తరలిన విద్యార్థినీ, విద్యార్థులు

మక్తల్, జులై 11 ప్రభాతవార్త: రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు నేటినుంచి హకీంపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఎంపికలకు మక్తల్ ప్రాంతానికి చెందిన 15మంది విద్యార్థులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా విశ్రాంత పీఈటి బి. గోపాలం మాట్లాడుతూ జూన్ 29న నారాయణపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికలో రాష్ట్రస్థాయికి 30 మంది ఎంపిక కాగా, అందులో మక్తల్ నుండి 15 మంది బాల బాలికలు ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలకు వెళ్లిన 15 మంది బాలబాలికలకు గత 12 రోజులుగా ఉదయం, సాయంత్రం 7 క్రీడా అంశాలలో జిల్లా సైక్లింగ్, షూటింగ్, బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణను పీఈటీలు అమ్రేష్, రమేష్ ఇచ్చారని రాష్ట్రస్థాయిలో తప్పకుండా రాణించి, క్రీడా పాఠాలలకు ఎంపిక అవుతారని బి. గోపాలం ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి 12 మంది క్రీడా పాఠశాలకు ఎంపిక కాగా, మక్తల్ నుండి ఏడు మందిఎంపికయ్యారని బి. గోపాలం తెలిపారు. బాల బాలికలను జిల్లా డివైఎస్ఓ వెంకటేష్‌శెట్టి, విశ్రాంత పీఈటీ బి.గోపాలం అభినందించారు. కార్యక్రమంలో అమ్రేష్, రమేష్, సాయిబాబా, తల్లిదండ్రులు ఆంజనేయులు, నరసింహులు, వెంకటేష్‌గౌడ్, రాముగౌడ్, ఆనంద్, బసవరాజ్, గిరి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైన బాల బాలికల్లో: వి. శ్రీలక్ష్మి, జె. అనిత, కె. భ్రమరాంబ, జ్యోతి మీనన్, సి. చైత్ర, కె. పవన్‌కుమార్, బి. అర్జున్, పి. ఆంజనేయులు, జి. మణికంఠ, యశ్వంత్‌గౌడ్, తిరుమలేష్, డి. లింగప్ప, బి. అరవింద్, బోయ సింధుజ, యు. శ్రావణ్‌కుమార్, రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైనట్లు బి. గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికలలో 33 జిల్లాల నుండి 1500ల మంది బాల బాలికలు పాల్గొంటారని, వీరిలో 9 క్రీడా అంశాలలో క్రీడా ప్రతిభను చాటిన 60 మంది బాలికలను, 60 మంది బాలురను క్రీడా పాఠశాలకు ఎంపిక చేస్తారని బి. గోపాలం తెలిపారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉట్కూరు, జులై 11 ప్రభాతవార్త: మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను వైద్యాధికారి బృం దం పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల ఎత్తు, బరువు, వ్యక్తిగత పరిశుభ్రత ఇతర అనారోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుని శారీరక పరీక్షలు చేయడం జరిగింది. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు మందులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారికి చేతుల పరిశుభ్రత గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించనైనది. కార్యక్రమంలో డా. భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, పర్యవేక్షకులునరసింహులు, మణిమాల ఆరోగ్య కార్యకర్త శైలజ ఆశా కార్యకర్తలు పుష్ప, బాలమణి హాజరయ్యారు.

ఉద్యోగ పదవి విరమణ వయసును తగ్గించాలని..

ముఖ్యమంత్రికి లేఖ

ఉట్కూర్, జులై11 ప్రభాతవార్త: మండల పరిధిలోని బిజ్వార్ గ్రామానికి చెందిన హెచ్.నరసింహ నిరుద్యోగ అభ్యర్థి ఉద్యోగ పదవి విరమణ వయసును తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈసందర్భంగా ఆయన లేఖలో పదవి విరమణ వయసు బిఆర్ఎస్ ప్రభుత్వం 58 నుంచి 61కి పెంచారు. ఇలా పెంచడం వల్ల నిరుద్యోగులకు చాలా అన్యాయం జరుగుతుందని ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా మాకు చాలా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని 61 సంవత్స రాల వరకు విధులు నిర్వహించలేమని అన్నారని గుర్తు చేశారు. ఇలా చేయడంద్వారా ఉద్యోగులకు ఉద్యోగం లేనినిరుద్యోగులకు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. పదవి విరమణ వయసు తగ్గిం చడం వల్ల అనేక సమస్యలకు పరిష్కారం చూపించిన వారమవుతామని ఉద్యోగుల విరమణ వయసు ప్రత్యేక కమిటి వేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని అలాగే ఉద్యోగ విరమణ వయసు 58 సంవత్సరాలు చేయాలని ఆయన లేఖలో వివరించారు.

నేడు మండల స్థాయిలో సామాజిక తనిఖీపై బహిరంగ సభ

ఉప్పునుంతల, జులై 11 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో మండలంలో 1.7.2024 నుంచి 1.7.2024 వరకు మండలంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎపిఓ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. నేడు జరగబోయే బహిరంగ సభకుమండల నుంచి అధికసంఖ్యలో హాజరు కావాలని ఎపిఓ కోరారు.

నేడు రైతు భరోసా అభిప్రాయ సేకరణ

● కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి

కొత్తకోట జులై 11 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు వనపర్తి జిల్లాకు చెందిన రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉంటుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు అభిప్రాయ సేకరణకు రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల నుండి అభిప్రాయ సేకరణ జరుపుతారని తెలిపారు. ఉదయం 10:30

తాత్కాలిక కోర్టు భవనంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ?

మొదటి పేజీ తరువాయి భాగం..

దృష్టికి తీసుకు వెళ్లగా ఎనిమిది మంది డాక్టర్లను వెంటనే నియామకానికి ఉత్వులు జారీ చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా బదిలీలు లేక నిరీక్షణతో ఎదురుచూసినా కేవలం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి బదిలీలను చేపట్టి పాఠశాలలకు ప్రారంభం రోజు విద్యార్థులకు దుస్తులు పంపణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేశారు. నాపై ఎన్ని అభియోగాలు మోపిన నేను వెనుకడుగు వేయనని దృఢ నిశ్చయంతో మక్తల్ పట్టణ ప్రాంత అభివృద్ధికి నా శాయశక్తులా కృషి చేస్తానని విలేఖరుల సమావేశంలో తెలిపారు. నాపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని అలా కాకుండా నాకు మీ సూచన సలహాలు ఇస్తే ఇప్పటికైనా నేను మీ నుండి సూచనలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీహరితోపాటు బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, గొల్లపల్లి నారాయణ, మక్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ కుమార్, కట్టా సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు

ఇటిక్యాల జులై 11 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పనిచేసిన కాలానికి వేతనాలు చెల్లించడం లేదని 9 నెలలు,12 నెలల వరకు కార్మికులకు. జీతాలు అందడం లేదని అలాగే ఇంకా పలు సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం చలో హైదరాబాద్‌కు పారిశుద్ధ కార్మికులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలోఇ వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున పారిశుద్ధ కార్మికులుచలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్తీక్ మాటాడుతూ గత ప్రభుత్వం లో పనిచేపిన పారిశుద్ధ కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా పారిశుద్ధ కార్మికులకు న్యాయం జరగకుండా సకాలంలో వేతనాలు కూడా అందడం లేదని పోరాటం ద్వారానే సమస్యలను పరిష్కరించుకుంటామని ప్రభుత్వం దిగివచ్చే వరకు ఎంతకైనా పోరాడుతామన్నారు. హైదరాబాద్ కు తరలి వెళ్ళిన వారిలో మధు, శ్రీనివాసులు, రాజు, తిమ్మప్ప మద్దిలేటి, వెంకట్రాంరెడ్డి, శివన్న, పరశురాముడు, మహేష్, సంజన్న, దస్తగిరి,యశోద, వెంకటేశ్వరమ్మ, సుబ్బమ్మ, లచ్చమ్మ, పుల్లమ్మ, ఎల్లప్ప, రాముడు, సుధాకర్ ,నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మృతి చెందిన పోశన్న

రేవల్లి జులై 11 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని చిర్కపల్లి గ్రామానికి చెందిన కోనేరు పోషన్న 52 కుందేలు వేటకు వెళ్లి మృతి చెందిన సంఘ టన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి రెడ్డి కథనం ప్రకారం చీర్కపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య కుమారుడు కోనేరు పోషన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన కళిముల్ల సూరయ్య ఇద్దరు కలిసి మంగళ వారం రాత్రి 8 గంటల సమయంలో కుందే లు వేటకు వెళ్లారు. మరుసటిరోజు బుధవారం ఇద్దరు కలిసి తలుపునూరు గ్రామ తండాకు వెళ్లి సారాయి తాగి మళ్లీ చెన్నారం గ్రామ శివారులో వేట కొనసాగించారు. సారాయి తాగిన పోషన్న మత్తులో చెన్నారం గ్రామ శివారులో ఒక్కడే పడుకుండిపోయాడు. దానితో సూర్య ఒక్కడే ఇంటికి వచ్చాడు. గురువారం పోషన్న కుమారుడు ఎల్లస్వామి తండ్రిని వెతు కుతూ చెన్నారం గ్రామ శివారులో గురువారం ఉదయం 8 గంటల సమ యంలో చంద్రగుట్ట సమీపంలో తండ్రి పోషన్న చనిపోయి పడి ఉండడం చూశాడు. ఈ విషయంపై ఎల్లస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని విచారణలో భాగంగా పోషణ గురువారం తెల్లవారు జామున అదే మత్తులో ఇంటికి వెళ్దామని లేచి వస్తుండగా బోర్లా పడి చనిపో యినట్లు తేలిసిందని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్య లకు అందజేశామని ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు.

సమన్వయంతో ముందుకు సాగుదాం

- అర్హులకు ఇండ్ల స్థలాలు అందజేయడమే లక్ష్యం
- తీర్మాణం చేసిన ప్రధాన యూనియన్ నేతలు

సమావేశమైన వివిధ యూనియన్ల నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై11 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు అందించడమే లక్ష్యంగా ప్రధాన స్థలాలు అందించడమే లక్ష్యంగా ప్రధాన సంఘాల యూనియన్ నేతలుగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాల విషయమై ప్రధాన మూడు సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని సంఘాల నుంచి లబ్దిదారుల లిస్టు తయారు చేశారు. ఆదివారం మరోమారు ప్రధాన మూడు సంఘాల నాయకులు కూర్చొని ఫైనలిస్టు తయారు చేద్దామని తీర్మాణించారు. అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా క్యాంపస్‌లో డీఎస్పీ అభ్యర్థుల ఆందోళన కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ఐజేయు అధ్యక్షుడు దతేందర్, టియుడబ్ల్యుజె 143 సంఘం అధ్యక్షులు గోవర్ధన్‌గౌడ్, ఏబీఎన్ ఛానల్ ప్రతినిధి బసవరాజ్, టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఆ సంఘం రాష్ట్ర నాయకులు బండి విజయ్, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మహ్మద్ రఫీ,ప్రభాకర్, టివి5రవి, విద్యాసాగర్,పేటవెంకటయ్య, గోపాల్, చంద్రశేఖర్ గౌడ్,సతీష్‌రెడ్డి,శ్రీనివాస్, పసుపుల శ్రీనివాస్, గోకులం వెంకటేష్ పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయం మానుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తెలిపారు. కష్టపడి తనను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు చెప్పుకోవడం తన బాధ్యత అని చెప్పారు.

విజయోత్సవ ర్యాలీ: ఎంపి హోదాలో తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన డికె అరుణమ్మకుస్థానిక బిజెపి శ్రేణులు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పారు. జడ్చర్లపై ఓవర్ నుంచి నేతాజీ చౌక్ మీదుగా ప్రేమరంగా గార్డెన్స్ వరకు సుమారు 1000 బైక్‌ల తోభారీ విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పటాకుల మోతలు ,డిజెపాటలు,కార్యకర్తల జైబిజెపి నినాదాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి

జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ట్రైని కలెక్టర్‌లు

మొదటి పేజీ తరువాయి భాగం..

జోగులాంబ గద్వాల జిల్లాను శిక్షణలో భాగంగా సందర్శించారు. జిల్లాకు చేరుకున్న ట్రేని కలెక్టర్లు ముందుగా జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని సందర్శించుకున్నారు అనంతరం నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి జిల్లాలో అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో విషయాలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో చేనేత కార్మికులను కలిసి చేనేత మగ్గాలు ,వస్త్రాల తయారీ విదానాన్ని పరిశీలించారు .బట్టలు తయారీ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు .చేనేత వస్త్రాల దుకాణం సందర్శించారు ఈకార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత ,జూలిశాఖ అధికారి గోవిందయ్య,తహసీల్దార్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

పాలెం డిగ్రీ కళాశాలకు అటానమస్ గుర్తింపు

- 60 ఏళ్ల కాల సాకారంతో అంబరాన్నంటిన సంబరాలు
- హర్షం వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థుల సంఘం
- విద్యార్థుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

తోటపల్లి సుబ్బయ్యకు నివాళులర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, అటానమస్ గుర్తింపుపై సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

బిజినపల్లి,జులై 11 ప్రభాతవార్త: పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో అటానమస్ గుర్తింపుతో అరుదైన గౌరవం దక్కింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లోనే కలికితురాయిగా, మేలు బంతిగా, చరిత్ర కలిగిన కాలేజీగా బడుగు, బలహీనుల అభివృద్ధికి విద్యనే కారణమని దార్శనిక దృష్టితో ఆనాడే ఆలోచించి, ఈ సంస్థను స్థాపించి కలలుగన్న శ్రీతోటపల్లి సుబ్బయ్యకు ఘన నివాళి అర్పించారు. ఇప్పటికి మూడుసార్లు కళాశాల సాధించిన న్యాక్ గ్రేడింగ్‌లో అభివృద్ధి, అంకిత భావంతో పనిచేసే సిబ్బంది దొరకడం ఈ కళాశాలకు మహద్భాగ్యం, యుజిసి న్యూఢిల్లీ, రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనర్, పాలమూరు విశ్వవిద్యాలయం వారుఅడిగిన సమాచారాన్ని సమర్పించుటలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కీలక పాత్ర వహించారు. కళాశాలలో ప్రతి విద్యా సంవత్సరంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల ఉన్నత విద్యకోసం పాటు పడడమే కాకుండా, న్యాక్ వర్క్‌గాని, అటానమస్ ప్రతిపాదనకుగానీ,కావలసిన నివేదికను సిద్ధపరిచి, యూజీసీ న్యూఢిల్లీ, ఉన్నత విద్యా కమిషనర్ వారికి అందజేయడం వలన వారు కళాశాలను సందర్శించి ఇక్కడున్న వసతులను, విద్యార్థుల అభివృద్ధిని బాగా పరిశీలించి, ఈ అరుదైన, అపూర్వమైన అటానమస్ స్థాయి గుర్తింపును ప్రకటించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. విద్యారాణి ఆధ్వర్యంలో పనిచేస్తున్న అధ్యాపకుల, అధ్యాపకేతరుల బృందం కృషి అనిర్వచనీయం, అమోఘం. జిల్లాలోనే అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాలగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండవదిగా ఉన్నత గౌరవాన్ని దక్కించుకుందని ప్రిన్సిపల్ ఎస్.విద్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామపెద్దలు, పాలెం గ్రామంలో అటానమస్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో భాగంగా సుబ్బయ్య విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ శుభ తరుణంలో పాలెం పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, సిపిడిసి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొనిఅభినందించారు. ఈ విజయాన్ని చూసి విద్యార్థులు హర్షవ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నం కృష్ణయ్య డా.సి. నాగరాజు, డా.కె. సుష్మ, కె.రాధాకుమారి, డి.శివ, పి.నాగలింగం, ఎ.రామకృష్ణ, స్వప్న,కె.రవికుమార్, జి.రమేష్, యాదగిరి, డి.కృష్ణతేజ,ఎస్.ప్రవళిత, ఎ. మనోజ్‌కుమార్,ప్రకాష్, ఎండిహమీద్‌పాషా, మహేశ్వర్జీ, యాదగిరి, కురుమయ్య, అక్బర్, బాలస్వామి, నాగేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ఆంటిలార్వా ఆపరేషన్, ఫాగింగ్ నిర్వహించాలి
- ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
- మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 11 ప్రభాతవార్త: వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, డయేరియా విషజ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, ఎస్‌టీ, ఎస్‌సి, బిసి, మైనార్టీ విద్యాశాఖ, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఆంటీలార్వా ఆపరేషన్, ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు గాను దోమలు వృద్ధి చెందే ప్రాంతాలు గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి గుర్తించాలని సూచించారు. డయేరియా వ్యాధి రాకుండా వేడి చేసి చల్లారిన నీరు తాగాలని అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాల్సారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో, అంగన్‌వాడీ సెంటర్‌లలో పిల్లలకు, విద్యార్థులకు హ్యాండ్‌వాష్, పరిశుభ్రతపై అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు, ఫ్రిడ్జ్,టైర్లు, కొబ్బరి బొండాలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. జపనీస్ ఎన్సెఫలిటీస్, డయేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి విషజ్వరాలు ప్రబలకుండా విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వసతిగృహాల్లోని పిల్లలకు వ్యాధులగురించి అవగాహన కల్పించాలన్నారు. ఇలా వైదారోగ్యశాఖ అధికారి డా. కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు డయేరియా వ్యాధి రాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. డయేరియా చికిత్స నివారణ కేవలం అందించడానికి ప్రత్యేక బృందాలను పంపడం జరుగుతుందన్నారు. ఇంటింటా జ్వర సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్లాక్,జిల్లాస్థాయి ప్రచార సమీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సురక్షితమైన తాగునీరు, శుభ్రమైన టాయిలెట్స్ నీట్, క్లీన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, డీఈఓ రవిందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రునాయక్, జిల్లా మలేరియా అధికారి డా. భాస్కర్‌నాయక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యానికి పెద్దపీట

- ఆర్టీసి డిస్పెన్సరీతో వేలాది మందికి లబ్ధి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

బిజినపల్లి,జులై 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యానికి పెద్దపీట వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఆర్టీసి ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు ఆర్టీసి డిపోల సిబ్బందికి వైద్య సేవలు అందించేందుకు పాలెం ఆర్టీసి బస్టాండ్‌లో చికిత్స కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఉద్యోగులకు తలెత్తుతున్న అనారోగ్య సమస్యలపై ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులందరికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ఆర్టీసికి సంబందించిన అన్ని డిస్పెన్సరీలలో నిరంతరం వైద్యం అందిస్తూ ఔషధాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజలకు వైద్య సేవలందించేందుకు నిర్వహించే సేవా కార్యక్రమాలలో తాను ముందుంటానని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు దంత వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు ఉంటే తాను సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. సీఎఓ శైలజ మాట్లాడుతూ సంస్థలోని సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన శస్త్ర చికిత్సలు చేయిస్తుందన్నారు. ఆర్టీసికి సంబంధించిన అన్ని డిస్పెర్సరీలలో నిరంతరం వైద్యం, ఔషధాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తార్నాకలోని ఆర్టీసి ఆసుపత్రిలో కార్డియాక్, క్యాన్సర్ వంటి పెద్ద జబ్బులకు కూడా నిమ్స్ తరహాలో సేవలందిస్తున్నట్లు తెలిపారు. రీజినల్ మేనేజర్ వి. శ్రీదేవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని ఐదు ఆర్టీసి డిపోల్లో పని చేస్తున్న 1800 మంది సిబ్బందికి వైద్య సేవలు అందనున్నాయని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఆర్టీసి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటి ఆర్ఎం ఆపరేషన్ శ్యామల, డిప్యూటి ఆర్ఎంఓ మెయింటెనెన్స్ లక్ష్మీధర్మ, డా.వినీత, డిఎం దేవరాజ్, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, దేవరకొండ రామ్‌చందర్, కేటి తిరుపతయ్య, అమత్‌రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, బాలరాజ్ , నజీర్, రామకృష్ణ, జయకృష్ణ, హనుమంతురెడ్డి, బంగారయ్య, పరశురాములు, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఆర్టీసి డిస్పెన్సరీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నడిగడ్డ ప్రజల గుండెల నిండా గులాబీ జెండా

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డా. ఆంజనేయగౌడ్

మాట్లాడుతున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డా. ఆంజనేయగౌడ్

కెటిదొడ్డి,జులై11 ప్రభాతవార్త: మండల కేంద్రంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు జోగులాంబ గద్వాల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో అడుగులు వేయించింది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని, దాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికి మరువరని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డా. ఆంజనేయగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బల్గెర హనుమంతునాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, విష్ణువర్ధన్‌రెడ్డి, కురువ పల్లయ్య, బస్వరాజ్ కిశోర్, ప్రకాష్‌గౌడ్ తదితరులతోవిలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు రాక వానాకాలం పంటల సాగు కోసం రైతులు అప్పులు చేసి ఆందోళన చెందుతున్నారని ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా 30 వేల కోట్లరుణాలు చేసి రైతులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతాంగంపై సీఎంశ్రద్ధ చూపించడం లేదు. తొలి సంకం రుణమాఫీ కోసమే అని ప్రసంగించగా ప్రగల్భాలు పలికి ఏడు నెలలు దాటిన అమలు చేయకపోవడం దారుణమని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రూపాయలను రుణమాఫీని అమలు చేయాలని రైతు బంధువులు ఎకరాకు 15 వేలకు పెంచాలని వర్షాకాలం వచ్చి నెల అవుతున్నా కూడా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాని ఇంతవరకు రైతు ఖాతాలో జమ చేయలేదు. రిజర్వాయర్ల పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నింటికి మళ్లీ జీవం పోసింది కెసిఆర్ సర్కారే అన్నారు. ప్రజల కోరిక మేరకు గద్వాల కేంద్రంగా జోగులాంబ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన పరిపాలన భవనాలతో పాటు మెడికల్, నర్సింగ్ కళాశాలలను నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గురుకులాలు తదితర 450కి పైగా సంక్షేమ పథకాలు, నిర్లక్ష్యానికి గురైన గద్వాల ప్రాంతానికి సంజీవనిలా పని చేశాయన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలుగా సీఎం రేవంత్‌రెడ్డి తీరు మాత్రం కన్న తల్లికి తిండిబెట్టలేనోడు, తన తల్లికి బంగారు గాజులు చేయిస్తానని ప్రగల్భాలు పలికినట్లుగా ఉందన్నారు. రైతుబంధు రాక, కరెంటు కోతలు, విత్తనాల, ఎరువుల కొరతతో పాలమూరు పల్లెలు విలవిలలాడుతుంటే సీఎం మాత్రం ఫిరాయింపుల పనిలో బిజీగా గడుపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్న అవన్ని ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్ని అమలు చేసేదాకా నడిగడ్డలో బిఆర్ఎస్ ఊరూరా జనపోరును ఉధృతం చేస్తుందన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆత్మగౌరవ భారీ బహిరంగసభను నిర్వహించి కెటిఆర్,హరీష్‌రావులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు బల్గెర హన్మంతునాయుడు, అంగడి బస్వరాజు,మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్‌నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యుగంధర్‌గౌడ్, బి.కొండన్న, గువ్వలదిన్నె వీరన్న, హెచ్.తాయప్ప, హెచ్. వీరేష్, ద్యాపర నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అమలు కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి..

పార్టీలకతీతంగా పథకాలు అందించా : మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలను ఇచ్చే అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు పాలన గాలి వదిలేసిందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మహబూబ్‌నగర్ మండల పరిధిలోని అప్పాయపల్లిలో ఇటీవల పదవికాలం పూర్తి చేసుకున్న మహబూబ్‌నగర్ మండల పరిషత్ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ తీరును గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెప్తారన్నారు. శాసనసభ ఎన్నికలలో తప్పుడు ప్రచారం చేసి గెలిచారని పేర్కొనానరు. తాను పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేశానని గుర్తు చేశారు. ఆరోగ్యం బాగా లేకపోతే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం అందించానని, మన్యంకొండకు వచ్చే భక్తులకు కృష్ణనీటిని అందుబాటులోకి తీసుకువచ్చామని, ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి నాయకులు అందరు సమిష్టిగా కలిసి ఉండి పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మాజీ ఎంపిపి సుధాశ్రీ, పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, అల్లావుద్దిన్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

జడ్చర్లలో స్పెషల్ డ్రైవ్

తనిఖీలు నిర్వహించిన ఎస్సై చంద్రమోహన్

జడ్చర్ల, జూలై 11, ప్రభాతవార్తః జడ్చర్ల మండల కేంద్రంలో గురువారం రాత్రి 10గంటల సమయంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసుల బృందం వాహనాలను తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి లైసెన్స్ ఇతర ధ్రువపత్రాలు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. కొత్త చట్టాలు రావడంతో భారత న్యాయ సంహిత ప్రకారం కఠిక చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు సైతం శిక్ష పడే అవకాశం ఉందన్నారు.

30 ఎకరాలకు మిగిలింది